## విజయవాడ నగర పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం

**పత్రిక ప్రకటన** **తేదీ 18.10.2016**

# డీప్ వైద్యులకు సన్మానం

డీప్ ట్రస్ట్ వారు విజయవాడ పోలీస్ శాఖలో పనిచేసే వారందరికీ వైద్య పరిక్షలు నిర్వహించి, తద్వారా వారి ఆరోగ్య స్థితిని అంచనా వేసి, వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డిజిటలైజ్ చేసి ఒక యాప్ ద్వారా వారికీ అందుబాటులోకి తీసుకుని రావడం జరిగింది. ట్రస్ట్ వారు చేసిన వ్యాధి నిర్ధారణ పరీక్షలలో, ఎంతోమందికి తాము ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటుంది తెలియజేసి తగిన ట్రీట్మెంట్ కూడా తెలియజెప్పడం జరిగింది. విజయవాడ పోలీస్ శాఖ కోసం ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన డీప్ ట్రస్ట్ డాక్టర్ల మరియు పోలీస్ శాఖకు సేవలు అందిస్తున్న ఇతర డాక్టర్ల సేవలను అభినందిస్తూ వారిని ఈ రోజు 18.10.2016, యన్.ఏ.సీ. కళ్యాణ మండపం నందు శ్రీ నండూరి సాంబశివరావు, ఐ.పి.యస్. డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్, ఆంధ్ర ప్రదేశ్ గారి చేతులమీదుగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ నండూరి సాంబశివరావు, ఐ.పి.యస్. డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్, ఆంధ్ర ప్రదేశ్, శ్రీ గౌతమ్ సవాంగ్, ఐ.పి.యస్., విజయవాడ నగర పోలీస్ కమీషనర్, శ్రీ జి.వ.జి. అశోక్ కుమార్, ఐ.పి.యస్., శ్రీ పాలరాజు, ఐ.పి.యస్., శ్రీ కోయ ప్రవీణ్, ఐ.పి.యస్., శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.యస్., డీప్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ కలపాల రాకేశ్, శ్రీ అన్నే జగదీశ్, శ్రీ రమేష్, రమేష్ హాస్పిటల్స్, ప్రముఖ వైద్యులు మరియు, 400 పోలీసు వారు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గున్నారు.

శ్రీ అన్నే జగదీశ్, మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేసే వారు చాలా ఒత్తిళ్ళకు లోనవుతారని, సరైన ఆహారం, నిద్ర లేకపోవడమే ఉండదని అన్నారు. వారు తమ ఆరోగ్య స్థితిని కూడా పట్టించుకోకుండా, ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు. ఇటువంటి పరిస్థితి చూసి తమ సంస్థ పోలీస్ వారికీ ప్రత్యకముగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలనే ఉద్దేశముతో, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారిని కలవడం జరిగిందని , వెంటనే పోలీస్ కమీషనర్ గారు ఒప్పుకోవడం జరిగిందని తెలియజేసారు.

శ్రీ రాకేశ్ కలపాల మాట్లాడుతూ, విజయవాడ పోలీస్ శాఖలో పనిచేస్తున్న 2300 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో ఆరోగ్యపర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికీ సరైన వైద్యాన్ని అందెలా సలహా ఇవ్వడం జరిగిందని తెలియజేసారు.

శ్రీ గౌతమ్ సవాంగ్, ఐ.పి.యస్. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేసేవారు పని ఒత్తిడి వల్ల ఎన్నో ఆరోగ్య పర ఇబ్బందులు ఎదుర్కుంటారని కానీ వారికీ పనుల ఒత్తిడిలో పడి, వాటిని నిర్లక్ష్యం చేస్తారని, కాని, ఇటువంటి ఆరోగ్య పర ఇబ్బందులని ముందుగానే కనిపెడితే అవి పెద్ద పెద్ద అనారోగ్య సమస్యలుగా అవ్వకుండా చేయవచ్చని, ఆ ప్రధాన ఉద్దేశముతో ఈ వైద్య పరీక్షలు గురించి డీప్ ట్రస్ట్ తన దగ్గరికి రాగానే వారు చెప్పిన కార్యక్రమానికి ఒప్పుకుని, వెంటనే విజయవాడ నగర పోలీస్ శాఖలో పనిచేసే వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భముగా డీప్ ట్రస్ట్ వారికీ తన హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు.

గౌరవనీయులైన డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గారు మాట్లాడుతూ, తాను డి.జి.పీగా రిపోర్ట్ చేసిన తరువాత, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు డీప్ ట్రస్ట్ వారు చేసిన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగిందని, వారు చేసిన వైద్య పరీక్షలు వల్ల 100 లో 37 మంది అదో ఒక రకమైన ఆరోగ్య పర ఇబ్బంది ఎదుర్కుంటున్నారని తెలియజేసినప్పుడు ఆశ్చర్యానికి లోనయ్యానని తెలియజేసారు. పోలీస్ శాఖలో ఉన్న పరిస్తుతుల వల్ల సర్వీసులో చేరిన 15 నుండి 20 సంవత్సరలేకే ఎన్నో ఆరోగ్య పర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలియజేసారు. ఆనారోగ్య సమస్యలు ముందుగానే కనిపెడితే ముందు ముందు జరిగే పెద్ద ఇబ్బందులు నుండి తప్పించుకోవచ్చని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన విధంగానే. రాష్ట్రం అంతా పోలీస్ శాఖలో ఉండే అందరి సిబ్బందికి మాస్టర్ హెల్త్ చెక్ అప్ చేసే విధంగా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా తెలియజేస్తామని చెప్పారు.

తరువాత డీప్ ట్రస్ట్ డాక్టర్ల మరియు పోలీస్ శాఖకు సేవలు అందిస్తున్న ఇతర డాక్టర్లను డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గారు శాలువా కప్పి ప్రశంస పత్రం మరియు మేమెంటో ఇచ్చి సత్కరించారు.